# చిరిగిపోయిన కథ

తమిరిశ జానకి

ఆ రాత్రి తాను చూసొచ్చిన సినిమాలో పాటొకటి పాడుకుంటూ హుషారుగా గుడిసెలోంచి బయటికొచ్చాడు రిక్షారావులు. ఎదురుగావున్న వేపచెట్టు పుల్ల విరిచి రోజూలాగే నవుల్తూ రొటీన్లో పడ్డాడు. నిద్రపోయినప్పుడు బ్లాక్ అండ్ వైట్‌లోనూ, మెలకువగా ఉన్నప్పుడు కలర్లోనూ, సినిమాస్కోప్‌లోనూ, త్రీడైమన్షన్లోనూ కలలుకనేస్తూ ఉంటాడు రావులు.

సాయిబు కొట్లో టీ లాగించి, ఆ వెంటనే బీడీ దట్టించి రిక్షా లాక్కుని రోడ్డునపడ్డాడు బేరంకోసం చూస్తూ.

తల్లిదండ్రులేని రావుల్ని వాడి నాయనమ్మే పెంచి పెద్దచేసింది. ఆ నాయనమ్మ చూడాకాలం చేసి అప్పుడే రెండేళ్ళవుతోంది. బతికుండగా నాలుగైదు ఇళ్ళలో పనిచేసేది. ఊరగాయల సీజన్లో చుట్టుపక్కల తెల్సిన ఇళ్ళల్లో కారాలు కొట్టి, ఊద్బల సీజన్లో ఊద్బలకెళ్ళి ఎన్నిరకాలుగానో శ్రమపడి డబ్బు సంపాదిస్తూ రావుల్ని ఏడో క్లాసుదాకా చదివించింది నాయనమ్మ.

నాయనమ్మ పనిచేసే ఇళ్ళల్లో పిల్లలు కొనుక్కునే రకరకాల పిల్లల కథల పుస్తకాలు వాళ్ళ ఇళ్ళల్లోనే కూచుని చదివి ఇచ్చేస్తుండేవాడు. అలా అలా చిన్నప్పట్నించీ కథల పుస్తకాలు బాగా చదవటం అలవాటైంది రావులికి. ఏడో తరగతవగానే చదువు మాన్పించేసి వాడినికూడా పన్లో పెట్టేసి, ఇంతో అంతో సంపాదించే అర్జునాపరుడిని చేసేసింది నాయనమ్మ. కొట్లో చేరాడు పనికి అప్పట్లో. కొట్టు యజమాని ఇమ్మని అడిగినవి చేతికి అందిస్తూ, అతగాడు తెమ్మన్నప్పుడల్లా టీలూ, టిఫిన్లూ ప్రక్కనున్న చిన్న హోటల్లోంచి పట్టుకొచ్చి అందిస్తూ చలాకీగా పనిచేస్తూ మంచి కుర్రాడని పించుకున్నారు. తనతోపాటు టీ, టిఫినూ వాడిక్కూడా ఇస్తూ నెలజీతం ఇచ్చేవాడు కొట్టు యజమాని. రోజూ ఎనిమిదిన్నరకి కొట్టుకట్టేశాక యజమాని ఇంటికివెళ్ళి, వాళ్ళింట్లో ... వాళ్ళు కొనుక్కునే రకరకాల కథల పత్రికలు తిరగేసికాని ఇంటికి వెళ్ళేవాడు కాదు రావులు. పెద్దవుతున్న కొద్దీ పిల్లల కథల మీదకంటే పెద్దల కథల మీద కుతూహలం పెరిగింది వాడికి. పదిరోజులకో సినిమాకి రెండో ఆటకి తప్పకుండా వెళ్ళిపోవడం కూడా అలవాటైపోయింది. ఇరవై ఏళ్ళొచ్చేటప్పటికి బాగా దృఢంగా పెరిగింది వాడి శరీరం. కనుముక్కు తీరువుతో, నొక్కునొక్కుల క్రాపు, మంచి ఆరోగ్యం బాగా ఒడ్డూ పొడుగూతో... వాళ్ళ పేటలో అందగాడిగా పేరుపడ్డాడు. వాడు చూసే సినిమాలూ, వాడు చదివే కథలూ వాడిలో వింత వింత కోరికలూ, ఎన్నెన్నో ఆశలూ, మరెన్నో కలలూ, ఊహలూ పండించటం మొదలుపెట్టాయి... ఇప్పుడు వాడికి ఇరవై నాలుగేళ్ళు... రెండేళ్ళుగా రిక్షా తొక్కి సంపాయిస్తున్నాడు. రెండేళ్ళుగా వాడి పేటలో వాళ్ళెంత మందో వాడిని అడుగుతూనే ఉన్నారు. మా పిల్లని పెళ్ళాడతావా అంటే మా పిల్లని పెళ్ళాడతావా అని... "నేనెప్పుడనుకుంటే అప్పుడే చేసుకోను పెళ్ళి..." ఇదీ, పైకి వాడిచ్చే జవాబు. కానీ వాడి మనసులో ఉన్న కోరిక వేరు... తన అందమ్మీద, తన మంచితనమ్మీద వాడికి నమ్మకముంది... డబ్బు, అందం, సంఘంలో పలుకుబడి ఇవన్నీ ఉన్న ఓ అందగత్తె... ఓ నాజూకైన అమ్మాయి... ఓ శుభముహూర్తాన తనని చూసి... తన మంచితనాన్ని పొగిడేస్తూ... తన అందానికి దాసోహమంటూ అమాంతం తనని ప్రేమించి పెళ్ళాడేస్తుందన్న నమ్మకం, ఆశ వాడిలో బాగా బలపడిపోయాయి... సినిమాలు చూసి చూసీ... కథలు చదివి చదివీ... ఆరోజు కోసం ఆశతో కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నాడు వాడు.

* * *

"ఏరోయ్ రావులూ, పిలిచినా యినపడదేనిరా? కళ్ళు తెరిచే కలలుకనడం బాగా అలవాటైపోయిందిరా నీకు..."

తిరిగి చూశాడు రావులు. రిక్షాతో పాటూ ప్రక్కన నిలబడి ఉన్నాడు గంగులు మావ.

"ఏవిరోయ్... కొత్త చొక్కా తొడిగినట్టున్నావే? ఎప్పుడు కుట్టించుకున్నావు? నీకేంలే... ఒంటిగాడివి... నువ్వు సంపాయించేదంతా నీ ఒక్కడికేనాయె... ఎన్ని చొక్కాలైన కుట్టించుకోగలవు. మాలాంటోళ్ళం సంపాయించేది... ఒకపూట తిండికి సరిపోతే గొప్పమాట. ఇంట్లో అరడజనేసి మందిమాయె..."

"నాకెప్పుడేనా సినిమాల్లో వేషం దొరికితే నిన్ను గుర్తెట్టుకుంటాలే గంగులు మావా. అంతో ఇంతో సాయం చేస్తాలే..."

పగలబడి నవ్వాడు గంగులు.

"మనలాంటోళ్ళకి సినిమాల్లో వేషాలు ఎవరిస్తార్రా?"

చివుక్కుమంది రావులి అమాయకమ్మనసు. "ఏం? మనలాంటోళ్ళం మనుషులం కాదా? అంత గొప్ప సినిమా యాక్టరు ఆ రజనీకాంత్ మొదట్లో ఎవరనుకున్నావ్? బస్సుల్లో కండక్టరంట... సినేమాలో వేసేటోళ్ళు చాలామంది మొదట మొదట చిన్న చిన్న పన్లు చేసుకున్నవాళ్ళే. అదురుష్టం కలిసి రావాలంతే... నువ్వూ సినేమా యాక్టరువి కావచ్చు నేనూ కావచ్చు... పోనీ... నువ్వు ముసిలాడివైపోయావు. నేను వయసులో ఉన్నోడినేకదా... అందమైనవోడిని కూడా... ఎప్పుడో అప్పుడు నాకూ... ఆ రజనీకాంత్ లాగే సినిమాదశ తిరిగితే తిరగొచ్చు..."

"ఆశలు, మాలావురా నీకు... ఆ సినేమా బొక్కులూ, కథల బొక్కులూ చదువుతా ఉంటావు... దానివల్లే అట్టా పాడైపోతన్నావు..."

"ఇదోమావా... నీకు చదువురాదు... నాకొచ్చు... అందికే ఆ కోపంతో ఇలా మాటాడతన్నావు..."

"లేపోతే ఏవిట్రా?... ఒక్కడివీ ఎన్ని రోజులని చెయ్యి కాల్చుకుంటావు? పెళ్ళి చేసుకోరా అంటే, ఆ రంగయ్యతో, చదూకున్న పిల్లెవత్తోనొచ్చి నిన్నమాంతం ప్రేమించేసి పెళ్ళి చేసేసుకుంటుందన్నట్టు మాట్లాడావు కదా? మన పేటలో చదూకున్న పిల్లెవత్తుందిరా? ఎర్రిమొర్రి ఆలోచనల్తో నువ్వు పాడైపోతా ఉంటే నాకు చెడ్డ బాధగా ఉందిరా..."

"రోజులు మారాయి గంగులు మావా... నీకేవీ తెలియదు..." గంగులు కర్థమయ్యేలా వివరించి ఇంకా ఎలా చెప్పాలో తెలియలేదు రావులికి.

"ఎందుకు తెలియదురా? రోజులు మారాయని నాకూ తెల్సు... కానీ, ఈ మారిన రోజుల్లో నీలాటి అమాయకపోళ్ళు ఎట్టా నెగ్గుకొస్తార్రా అన్నదే నాకు తెలియదు." జాలిగా చూశాడు రావులివైపు.

"నీదంతా చాదస్తం మావా... అన్నీ అనుమానాలే నీకు... పైగా నేను అమాయకపోడినా? చదూకున్నాను... ఇన్నేసి కథల బొక్కులు నాయుడి గారింట్లో చదూతుంటాను... నాకన్నీ తెల్సు... నన్ను అమాయకపోడు అనుకుంటున్న నువ్వే అమాయకపోడివి."

తన అభిప్రాయం తెగేసి చెప్పేశాడు రావులు.

"పోన్లేరా... ఆ బొక్కులు చదూతున్నందుకు... నీకూ... లోకమంటే ఏవిటో తెలిస్తే అంతేచాలు... లోకం కప్పే ముసుగులో బోల్తా పడిపోకుండా..." ఎవరివైనాసరే ఇట్టే నమ్మేసే రావులి అతి మంచితనమన్నా;నల్లని వన్నీ నీళ్ళూ, తెల్లని వన్నీ పాలూ అనుకునేవాడి అమాయకత్వమన్నా గంగులు కెప్పుడూ జాలే.

* * *

తన అభిమాన హీరో వేసిన సినిమాకి ఆర్రాత్రి రెండో ఆటకి వెళ్ళాడు రావులు... అందులో ఆ హీరో చాలా బీదవాడు... రావులి లాంటి అందగాడు. కళ్ళు తెరకి అప్పగించేసి ఉండిపోయాడు రావులు. ఆ హీరోయిన్... గొప్పింటి అమ్మాయి... హీరోతో చెప్పే డైలాగులు రావులికి చాలా ఇంపుగా ఉన్నాయి... "నువ్వు

కనుచూపు మేరలో కనిపించలేదు సురేష్... భయంగా చూసింది... ఇదేవిటి? ఆరున్నరకల్లా తననిక్కడికి రమ్మన్నాడు... ఏడుగంటలకి రైలన్నాడు... ఆరుగంటలకే తనిక్కడొచ్చేసి ఎదురుచూస్తూ నిలబడతానన్నాడు...

బీదవాడివైనా... నీ మంచితనం ముందు మా ఆస్తులూ, అంతస్తులూ ఎందుకు పనికొస్తాయి రాప్స్!... డబ్బుతో కొలవలేని మంచితనం, నీకళ్ళల్లోఉన్న ఆకర్షణ నన్ను నీదాన్ని కమ్మంటున్నాయి రాప్స్... కాదనకు... మా అమ్మా, నాన్నా కాదంటారని భయపడకు. వాళ్ళు కాదన్నానరే నేను నిన్నే చేసుకుంటాను. నీతో కల్సి పూరిగుడిసెలో ఉన్నా, అదే నాకు అద్దాలమేడ. నీ ప్రేమామృతమే నాకు ఎనలేని సంపద... మనసులు కలవ



డం ముఖ్యంకాని... ఈ ఆస్తులూ అంతస్తులూ, కులాలూ గోత్రాలూ ముఖ్యంకాదు. నన్ను కాదనకు రాప్స్... నువ్వుకాదంటే నాకు జీవితమే లేదు." బేలగా చూస్తున్న హీరోయిన్ని ప్రేమగా చేతుల్లోకి తీసుకున్నాడు హీరో. ఆ హీరో... రాప్స్... స్థానంలో తనని ఊహించుకుంటున్న రావులు... హీరోయిన్ పేరు గుచ్చిగుచ్చి చూశాడు. పులకించిపోయాడు. ఇంటికివెళ్ళాక కూడా అదే సీను కళ్ళముందు కనిపించి మనసులో రోజురోజుకీ దట్టంగా అల్లుకుంటున్న ఊహలకి చిగుళ్ళు తొడిగించింది. రావులన్న తన పేరునే అందంగా రాప్స్ అని మార్చి ఆ హీరోయిన్ తననే పిలుస్తూ, తన దగ్గరకే వొస్తున్నట్టు నిద్దట్లో కలలు... తీపి తీపి కలలు... తీపి కలలు కనే భాగ్యం కూడా ఎందరికుంటుంది ఈ కరువు రోజుల్లో... ఈ మనిషిని మనిషి పీక్కుతినే ఈ కలియుగంలో...

* * *

తన అభిమాన హీరోయిన్ బొమ్మ అట్టమీద ఉన్న వారపత్రికలో పడిన ప్రేమకథ ఎంతో నచ్చిపోయింది రావులికి.

"అబ్బాయి గారూ! పాత పేపర్లవాడికి మీరు పుస్తకాలు అమ్మేటప్పుడు ఈ ఒక్క పత్రికా మాత్రం ఇవ్వకండి..."

"ఏం?" అడిగాడు నాయుడిగారి చిన్నకొడుకు.

"నాకిస్తారా? అడుగుదానని... పాత బడ్డాక తీసుకుంటాను."

"తీసికెళ్ళు... దానికేం. అందరం చదివేసిందే ఆ పత్రిక."

సంతోషంగా ఇంటికి పట్టుకొచ్చి మళ్ళీమళ్ళీ ఆ ప్రేమకథ చదివాడు రావులు గుడ్డి వెల్తుర్లో కుప్పీపట్టి. వాడికా కథ నచ్చడానికి ఇలా అలోకాకుండా బ్రహ్మాండంగా నచ్చిపోడానికి కారణం ఉంది... అందులో హీరో రిక్షా వాడనటమూ, ఓ లక్షాధికారి కూతురు హీరోయిన్ అవ టమూ దానిక్కారణం. ఓ బుద్ధిమంతుడైన విశ్వాసమే ఊపిరిగాగల ఓ రిక్షావాడు తనని ఒక ఆపదనించి రక్షించడంతో అతనితో పరిచయం పెంచుకుని, అతన్ని

మించి, ప్రేమకి అంతస్తుల భేధంలేదని నిరూపిస్తూ
న్నే పెళ్ళిచేసుకుంటుంది ఆ లక్షాధికారి కూతురు.
స్తి బిజినెస్ వ్యవహారాలు అన్నీ అల్లుడిపేర రాసేసి, తా గోరింకల్లా మీరు కాపురం చేసుకోండని చెప్పి తాను మాత్రం కెళ్ళిపోతాడు ఆ అమ్మాయి తండ్రి... పురూపంగా, ఆరాధనగా ఆ కథ వంక చూశాడు రావులు. ఆ పత్రికలోంచి ఆ కథ కాగితాల్ని జాగ్రత్తగా కెరుచేసి, బంగారమేదో దాచిపెడుతున్నంత అతి జాగ్రత్తగా వాటిని తన రేకుపెట్టెలో దాచుకున్నాడు... ఇంకా ఆ రాత్రి షరామామూలే... కథలోని రిక్షావాడు తనే అయ్యాడు కలల్లో.

* * *

ఏయ్! రిక్షా వొస్తావా?'' పిలుపువిని వెనక్కి చూశాడు రావులు. అందమైన ఆ పెద్దమేడగేటు ముందు నిల్చుని ఉంది ఆ అమ్మాయి చేతిలో పర్సుతో... అమ్మాయి కాదు అందాల బొమ్మ అనిపించింది వాడికి.

"ఆ వొస్తానండీ..." రిక్షా ఆమెకి దగ్గరగా నడిపించుకెళ్ళాడు.

"అమ్మాయిగారూ! ఇపుడీ టైములో ఎక్కడి కమ్మాయిగారూ? అసలే వానొచ్చేలా ఉంది... మబ్బెలా పట్టేసిందో చూడండి."

వెనకనించి కంగారుగా పరిగెత్తు కొచ్చింది వంటావిడ.

"మా స్నేహితురాలింటి కెళ్ళాలి." జవాబిచ్చింది నీరజ.

"ఈ పూట డ్రైవరు రాలేదు గానీ రేప్పొద్దున్న వొస్తాడు కదమ్మా? రేపు కార్లోనే వెళ్ళచ్చుకదా..." తండ్రి కూడా ఊళ్ళో లేకపోడంవల్ల, తల్లిలేని ఆ పిల్ల బాధ్యత తనమీదుండబట్టి, చీకటి పడుతున్న ఆ సమయంలో ఒంటరిగా అదీనూ రిక్షాలో, కార్లోకాకుండా బయట కెళ్తుంటే కాస్త హెచ్చరించింది ఎన్నాళ్ళగానో ఆ ఇంట్లో పనిచేస్తున్న వంటావిడ. వాతావరణం సాయంత్రం అయిదింటినించీ బాగులేదసలే. గాలీ, వానా ముంచుకొచ్చేలా ఉంది.

"ఏం పర్వాలేదులే... నువ్వు తలుపేసుకో... వొచ్చేస్తానులే తొందరగానే... కాస్త ఆలస్యమైనా కంగారు పడకు. మా స్నేహితురాలింట్లో వాళ్ళెవరైనా కూడా సాయం వొచ్చిదింపుతార్లే వొచ్చేటప్పుడు. నువ్వేం కంగారుపడాల్సిన అవసరం లేదు." రిక్షా ఎక్కేసింది నీరజ. ఇంటినించి అల్లంత దూరం వెళ్ళాక అప్పుడు చెప్పింది "రైల్వే స్టేషన్ వెనక వైపుకి పోనివోయ్..."

"అలాగేనండీ..." రావులుకి చాలా సంతోషంగా ఉంది. 'హుషారుగా తొక్కుతున్నాడు రిక్షా... గొప్ప వాళ్ళమ్మాయి... పెద్దమేడా, కారూ ఉన్నవాళ్ళమ్మాయి... అందగత్తె... చాలా మంచిపిల్లలా ఉంది కూడా... ఈ రోజు తన రిక్షాలో ఎక్కడం... దేవుడికి తన మీద దయకలిగిందన్నమాట...

సగం దూరం కూడా వెళ్ళలేదు... వాన మొదలైంది హోరుమని... దానికి తోడు ఎదురుగాలి కొడుతోంది... అయినా కష్టంగా అనిపించట్లేదు రావులికి... వాడిలో రేగే ఆలోచనలు వాడికి హుషారు నిస్తున్నాయి. అమ్మాయిగారు చెప్పినచోటకి... రైల్వే స్టేషన్ వెనక మామిడితోపు ప్రక్క రోడ్డుమీదకి తీసుకొచ్చి, ఆమె ఆపమన్న చోట ఓ చెట్టు క్రింద ఆపాడు రిక్షా... ఆ రోడ్డుకి ఒకవైపు మామిడి తోపు ఒకవైపు బంజరు బయలు ఉన్నాయి. పొరుగూర్నించి కార్లలో వొచ్చేవాళ్ళు ఆ రోడ్డుమీద వొస్తారు తప్ప, వేరే జన సంచారంగానీ, ట్రాఫిక్‌గానీ ఉండదక్కడ.

అమ్మాయిగారు, రిక్షా ఇక్కడెందుకాపమన్నారో ఏమీ అర్థంకాలేదు రావులికి... ఒక్క పిట్టయినా లేదక్కడ...

అటూ, ఇటూ చూస్తూ రిక్షా దిగింది నీరజ ఆ వానలోనే. కనుచూపు మేరలో కనిపించలేదు సురేష్... భయంగా చూసింది... ఇదేమిటి? ఆరున్నరకల్లా తననిక్కడికి రమ్మన్నాడు... ఏడు గంటలకి రైలన్నాడు... ఆరుగంటలకే తనిక్కడొచ్చేసి ఎదురుచూస్తూ నిలబడతానన్నాడు... ఏడీ మరి? బయల్దేరడం ఏ కారణంచేతో ఆలస్యమై ఉంటుంది... ఈ పాటికి వొస్తూనే ఉండివుంటారు... రాగానే ఎంతసేపూ రైలెక్కడం?

"ఇదిగో ఏవోయ్! మావాళ్ళు ఒకళ్ళు రావాలి... ఇప్పుడొచ్చేస్తారు. రాగానే నీకు డబ్బులిచ్చి పంపించేస్తాను. కాస్సేపు వెయిట్ చెయ్యగలవా?"


"అలాగేనండీ... పర్వాలేదు... ఎంతసేపైనా వెయిట్ చేస్తానండీ."

'వెయిట్' అన్న ఇంగ్లీషు మాటని నొక్కి పలుకుతూ ఉత్సాహంగా అన్నాడు రావులు. చిత్తుగా తడిసిపోయి ఉన్నాడు వాడు.

"థాంక్స్... బతికించావు" ఆ మాటలు నీరజ అప్రయత్నంగా పైకే అనేసింది లోపల అనుకుందామనుకున్నవి.

ఆనందంతో మతిపోయినంత పనైంది రావులికి. ఓ గొప్పింటి అమ్మాయి తనకి థ్యాంక్సు అంటోంది... బతికించావు అంది. ఇంతకంటే అదృష్టం ఏముంటుంది? సినిమాల్లో హీరోయిన్లు... కూలీ, నాలీ చేసుకునే హీరోలతో ఇలాగే కదా మాట్లాడతారు... కథల్లోలాగా తన జీవితంలో కూడా అన్నీ అలాగే జరుగుతోంది... డబ్బుందన్న గర్వమేలేదీ అమ్మాయికి... ఎంత చక్కగా మాట్లాడుతోంది... ఇలాగే... ఇలాగే... మెల్లిమెల్లిగా పరిచయం పెరిగి, తన మంచితనాన్ని గుర్తించి తనంటే ఇష్టపడి... తియ్యని ఊహల్లో తేలిపోయాడు... ఈ ప్రేమని తనుకాదనడు... పెళ్ళి చేసుకోమని ఈమె అడిగితే తను కాదనడు? ఎందుక్కాదంటాడూ?... డబ్బున్న వాళ్ళందరూ చెడ్డవాళ్ళవుతారా? డబ్బున్నవాళ్ళలో ఎంతమంది మంచివాళ్ళు లేరూ? మెరుపు మెరిసింది... ఆ వెంటనే దూరంగా ఎక్కడో పెద్ద శబ్దంతో పిడుగుపడింది... భయపడిపోయి ఒక్క ఉదుటున వొచ్చి అమాంతంగా రావుల్ని పట్టుకుని, కళ్ళు మూసుకుంది గట్టిగా నీరజ. ఎదురు చూడని ఈ హఠాత్పరిణామానికి తబ్బిబ్బయ్యాడు రావులు... అంతలోనే తమాయించుకున్నాడు. ఆమెని చుట్టే పట్టుకోబోయిన చేతుల్ని వెనక్కి తీసుకున్నాడు. మెల్లిగా కళ్ళు విప్పి దూరంగా జరిగిపోయింది నీరజ... "ఛి... ఛీ... భయంలోనే ఐతేమాత్రం ఈ రిక్షావాడినా తను వాటేసుకుంది... తన చేతుల్ని మాసుకుని తనే అసహ్యించుకుంది.

ఆమె తన మీదవేసిన ఆ నాజూకు చేతుల సుకుమార స్పర్శని ఇంకా అనుభవిస్తున్నట్టే ఉంది రావులికి. మౌనంగా, ఆరాధనా భావంతో, ఆమె వంక చూశాడు... తన కలల దేవత... మొహం మరో పక్కకి తిప్పేసుకుంది నీరజ, మనసులో రిక్షావాడిని తిట్టుకుంటూ.






మురికి

"మా ఇంటిముందు ఎంతో మురికి ఉంటుంది! పిల్లలు ఆడుకోవడానికి కుదరదు?" అంది కృష్ణవేణి సుధతో.

"మాకూ అంతే వదినా! మొన్న మా ఇంటిముందు ఆడుకునే వాళ్ళలో మావాడెవరో తెలుసుకోవడానికి అక్కడున్న అందరి ముఖాలూ కడగవలసి వచ్చింది" అంటూ సుధ కూడా వాపోయింది.

—జోకర్ (హైదరాబాద్)



సులభం

"సిగరెట్లు మానేయడం చాలా కష్టమోయ్!" అన్నాడు చైన్ స్మోకర్ సుధీర్ శ్రీధర్‌తో.

"అబ్బే.. అంత కష్టంకాదు! నేనిప్పటికి పది పన్నెండుసార్లు చాలా సులభంగా మానేశాను!" గొప్పగా అన్నాడు శ్రీధర్.

—జోకర్ (హైదాబాద్)

"అమ్మాయిగారూ, మీరు రిక్షాలోనన్నా కూచోండి... బాగా తడిసిపోతున్నారు..." ఉండబట్టలేక అన్నాడు.

"అక్కర్లేదు..." ఎందుకో తనకే తెలియదు. కరుకుగా వొచ్చింది సమాధానం... అష్టరాల్! ఓ రిక్షావాడు చెప్పేది తను పాటించాలా అన్న అహంభావం కావచ్చు... ఇంకా సురేష్ రానందుకు కలిగిన అసహనం కావచ్చు... ఏమైంది? ఇంకా రాలేదేమిటి? ఏడు గంటలకి రైలన్నాడు... ఇంకా పావుగంటే ఉంది రైలుకి.

* * *

"ఇంకా ఇలా ఎన్నాళ్ళు మనం రహస్యంగా కల్సుకోడం సురేష్?"

"తప్పదు మరి... మనిద్దరం ప్రేమించు కుంటు న్నట్టు, రహస్యంగా కల్సు కుంటున్నట్టు మీ నాన్న గారికి తెల్సినా, మా ఊళ్ళో ఉన్న మా పెద్దవాళ్ళ చెవుల్లో పడినా... ఇంక మళ్ళీ ఈ జన్మలో మనం కల్సుకో లేకుండా కట్టుదిట్టాలు చేసి పడేస్తారు. కులాలు ఒకటి కాని ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదంటూ... మనం ప్రేమించు కున్నట్టూ, పెళ్ళి చేసుకుందుకు నిశ్చయించు కున్నట్టూ తెల్సిందంటే వెంటనే ఏదో సంబంధం కుదిర్చేసి ఆ పిల్ల మెళ్ళో నా చేత మూడుముళ్ళూ వేయించేస్తారు మావాళ్ళు... అలాగే మీ నాన్నగారు కూడా వెంటనే నీకు సంబంధం స్థిరపర్చేసి నీమెళ్ళో మూడుముళ్ళూ వేయించేస్తారు మరో ప్రబుద్ధుడిచేత... అందుకని..."

"అందుకని... ఇలా ఎన్నాళ్ళు?"

"నీకు తెలియనిదేముంది నీరజా? నాకేదన్నా ఉద్యోగం దొరకగానే వెంటనే వెళ్ళి ఏగుళ్ళోనో రహస్యంగా పెళ్ళి చేసేసుకుని అప్పుడు మన పెద్దవాళ్ళ ఎదుటపడదాం ధైర్యంగా... కోపంతో మీనాన్నగారూ, మా నాన్నగారూ ఇద్దరూ కూడా బయటికి గెంటేస్తే, ఉద్యోగం ఆధారంగా ఉంటుంది మనకి... ఆ తర్వాత వాళ్ళకోపాలు సర్దుకుంటాయి. అది వేరే విషయం అనుకో... ఉద్యోగమేదీ నాకులేకుండానే ఇప్పుడే తొందరపడి మనం పెళ్ళి చేసుకుంటే, మన పెద్దవాళ్ళు బయటికి పొమ్మంటే బతికేది ఎలా మనం? చూస్తున్నావుగా... ఉద్యోగం కోసం... కనపడినదానికల్లా అప్లయి చేస్తూనే ఉన్నాను... ఇంతవరకూ అదృష్టం కలిసిరాలేదు. ఓపికపట్టాలి మరి..." నచ్చచెప్పాడు సురేష్. ఇది జరిగి అట్టే రోజులవ లేదు... ఇప్పుడు... తండ్రి తనకో సంబంధం నిశ్చయం చేసే ప్రయత్నాల్లో ఉన్నాడని కంగారు పడిపోయింది నీరజ. ఈ విషయం సురేష్ చెవిని వేసింది... ఈ రోజు తెల్లవారుజామున తండ్రి పొరుగూరు వెళ్ళడంతో ఆ విషయం కూడా సురేష్‌కి కబురు పంపించింది రహస్యంగా... బహుశా తండ్రి... రేపొద్దున్నకే తిరిగి వొచ్చెయ్యొచ్చు ఊర్నించి... అందుకే... ఈ రోజే ఈ ఊర్నించి వెళ్ళిపోయి... ఏ గుళ్ళోనో పెళ్ళి చేసుకోవాలని ప్లాన్ వేసుకున్నారు ఇద్దరూ... ఉద్యోగం వొచ్చేదాకా ఆని కూచుంటే ఈ లోపల ఆ సంబంధమేదో నిశ్చయం చేసేసి, ముహూర్తంకూడా పెట్టెయ్యొచ్చు తండ్రని భయపడింది నీరజ... తప్పనిసరిగా నీరజ చెప్పినదానికి ఒప్పుకున్నాడు సురేష్.

* * *

నీరజని కల్సుకునేందుకు సురేష్ బయల్దేరబోతుంటే, సరిగ్గా అప్పుడే ఊర్నించి దిగబడ్డాడు తండ్రి, అతని గుండెల్లో బండరాయిని దిగేస్తూ.

"ఏమిటి నాన్నగారూ... హఠాత్తుగా వొచ్చారు... ఉత్తరం రాయలేదు..." నసిగాడు మెల్లిగా.

"ఉత్తరం రాసే టైము లేదులే. పైగా ఇట్నించి ఇలా వెళ్ళిపోతే విజయవాడకి దగ్గరని... ఇద్దరం తెల్లారగట్ట బస్సుకి వెళ్ళొచ్చు."

"విజయవాడా? ఎందుకూ?"

"నీకు పెళ్ళిచూపులు..."

"నాకు ఉద్యోగం దొరికితేగానీ..."

"చేసుకోనన్నావులే వోయ్... తెలుసు... ఈ పిల్లని... మొన్నెప్పుడో వాళ్ళమ్మా, నాన్నతో కల్సి చుట్టాలింటికి వొచ్చినప్పుడు నేనూ, మీ అమ్మా చూశాం... బావుంది... ఒక్కత్తే కూతురు... బోలెడు ఆస్తుంది... వాళ్ళకి మన సంబంధం నచ్చింది. నీ ఫోటో అడిగి చూశారు... ఇంక, ఊరికే పేరుకి ఆ పెళ్ళిచూపుల తతంగం... నువ్వూ ఆ పిల్లని చూడాలికాబట్టి..."

"కానీ... నేను... ఉద్యోగం..."

"వొస్తున్నా... వొస్తున్నా... ఆ పాయింట్‌కే వొస్తున్నా... ఆ పిల్ల మేనమామ బొంబాయిలో ఏదో కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాట్ట... ఇలా పెళ్ళవటం ఏమిటి అలా నీకు ఆ కంపెనీలో ఉద్యోగం వేయిస్తాట్ట ఆయన... దానికి తిరుగులేదు..."


"నిజంగా..." సురేష్ కళ్ళల్లో మెరుపు మెరిసింది.

"ఇంకో ఐదారు రోజుల్లో మంచి ముహూర్తం ఉంది... అది పెట్టేసుకుందామని పిల్ల తండ్రీ, నేనూ అనుకున్నాం... అందుకే రేపు పెళ్ళిచూపులూ, తక్కిన మాటలూ అన్నీ అయిపోతాయి. ఈ నెలాఖరుకల్లా నువ్వు ఉద్యోగస్తుడివైపోతావు బొంబాయిలో. అదీ సంగతి..."

అప్పటివరకూ ముళ్ళమీద నిలబడ్డట్టు నిలబడిన సురేష్ "అయితే తెల్లారుజాము బస్సుకి బయల్దేరాలన్నమాట..." అంటూ కుదురుగా కూచున్నాడు మంచమ్మీద తండ్రి కెదురుగా. ఒక్కత్తే కూతురట, ఆస్తి ఉంది... రూపం బావుందిట... ఇలా పెళ్ళవగానే అలా ఉద్యోగం వేయిస్తారు... ఇంక ఇంతకన్నా కావల్సిందేముంది? నీరజని చేసుకుంటే గొడవలూ, కష్టాలూ ఎదుర్కోనక తప్పదు. ఒకే కులం కాకపోవడంవ ల్ల... ఏదో ఆవేశంలో... తను... ప్రేమ అనీ, పెళ్ళి అనీ అనుకున్న మాట నిజమే... ఇదంతా వయసు తొందర... అంతకన్నా మరేమీ కాదు..." తనకి తనే సర్దిచెప్పుకున్నాడు... కానీ... పాపం... అక్కడ తనకోసం ఎదురుచూస్తూ ఉంటుంది... ఆ... ఏముందీ? ఎంతకీ తను రాకపోతే తిరిగి ఇంటికి వెళ్ళిపోతుంది... అంతకన్నా మరేమీ అవదు..."

* * *

నీరజ మనసులో వొచ్చింది భయంకరమైన ఆలోచన... కురుస్తున్న వానా, వీస్తున్న చలిగాలికంటే ఎక్కువగా వణికించింది ఆమెని, ఆ ఆలోచన... ఈ రోజుల్లో తెలియనివాడినెవర్నీ నమ్మడానికి లేదు కదా... ఈ దిక్కూ, దివాణంలేనిచోట... ఈ గాలీవానలో... ఈ చీకట్లో... ఈ రిక్షావాడు తననేమైనా చేస్తే...? అమ్మో! ఇందాకట్నించీ ఈ ఆలోచనే రాలేదేమిటి?... పోనీ, నీడిని వెళ్ళిపొమ్మందామా అంటే... ఆ సురేష్ రాకపోతే?... ఈ చీకట్లో... ఒంటరిగా... అంతదూరం... ఇంటికి నడిచివెళ్ళడం... అందులో ఈ గాలీ, వానలో భయానికి భయం... కష్టానికి కష్టమూకూడా.... దేవుడా? ముందునుయ్యి, వెనకగొయ్యిలాంటి ఇరకాటంలో పడేశావేమిటయ్యా?... తప్పకుండా సురేష్ వొస్తాడన్న నమ్మకంతోనే కదా... ఇలా, ఇటువంటి జనసంచారం లేనిచోటికి ధైర్యంగా వొచ్చింది తను... ఎందుకు రాలేదో సురేష్? ఏం ఆటంకం వచ్చిందో? ఇప్పుడెలా?...





## పుత్రులు

## పుండరీకుడు

పుత్రులలో నాల్గువిధాలయిన వాళ్ళున్నారు. పూర్వ జన్మలో తన శత్రువు ఈ జన్మలో పుత్రరూపంలో పుట్టి తల్లిదండ్రులను నానాబాధలకు గురి చేసేవాడు. అతడు శత్రురూప పుత్రుడు.

పూర్వజన్మలో అప్పిచ్చి తన బాకీ వసూలు చేసుకోడానికి ఆ ఋణదాత పుత్ర రూపంలో జన్మిస్తాడు. తండ్రి కష్టార్జిత మంతా తాను కాజేస్తూ తాను హాయిగా కాలక్షేపం చేస్తాడు. అతడు ఋణానుబంధి అయిన పుత్రుడు.

తనకు పెండ్లి కానంత వరకు తల్లిదండ్రుల దగ్గరుంటాడు. తల్లిదండ్రుల నుంచి ఏమీ తీసుకోడు. వారికి తానేమీ ఇవ్వడు. వివాహం అయిన వెంటనే తన భార్యను వెంట బెట్టుకుని పోయి వేరే కాపురం పెడతాడు. అప్పుడతనికి నాల్గుకాళ్ళు వస్తాయి. భార్య చేరడం వల్ల చతుష్పాత్తు అయిన పశువులాగా స్వార్థపరుడై ఉంటాడు. తల్లిదండ్రుల వార్థక్యాన్నిగానీ, వారి పేదతనాన్ని గానీ తాను పట్టించుకోడు. వాళ్ళను వాళ్ళ గతికి వదిలేస్తాడు. తాను దూరదేశంలో, నగరంలో హాయిగా జీవిస్తున్నా ననుకొంటాడు. అదే అభివృద్ధి అనుకుని తన సంతానాన్ని సంపదను చూసుకుని మురిసి పోతుంటాడు. అలాంటివాణ్ణి ఉదాసీన పుత్రుడంటారు.

నాల్గో రకంవాడు సేవక పుత్రుడు.

పూర్వజన్మలో మనం ఎవరికైనా సేవ చేసివున్నట్లుంటే ఈ జన్మలో సేవచేసే పుత్రుడు పుడతాడు.

నాకెవరు సేవ చేసేవాళ్ళు లేరు అని వాపోవడం అనవసరం. నీవు గత జన్మలో ఏ ప్రాణికి సేవ చేయలేదని దానివల్ల నిర్ధారణ అవుతున్నది. మనం ఎవరికీ సేవ చేయము. మనకు ఇతరులు సేవ చేయాలను కోవడం దురాశ కదా!

శ్రీమద్భాగవతంలో కానీ తక్కిన పురాణాల్లో గానీ మొదట కథ ఉంటు ంది. కథ చివర సిద్ధాంతం ఉంటుంది.

సేవక పుత్రుడికి సంబంధించిన కథ స్కాంద పురాణంలో ఉంది.



తల్లిదండ్రులకు సేవ చేయడం ఎంత పుణ్యమో ఆ కథ వివరిస్తుంది. పేదలు, వృద్ధులు అయిన తన తల్లిదండ్రులకు పుండరీకుడు ఎల్లవేళల సేవ చేస్తుంటాడు. తల్లిదండ్రులే తన సర్వస్వంగా భావించాడు అతడు. తల్లిదండ్రులను దైవ స్వరూపులుగా భావించి వారిని భక్తితో సేవిస్తున్నాడు.

అతని సేవకు తల్లిదండ్రులు మాత్రమే కాదు, భగవంతుడే సంప్రీతి చెందాడు. తల్లిదండ్రులకు సేవచేస్తే భగవంతుడు సంతృప్తి చెందడంలోనే వాసుదేవ తత్త్వమంతా ఇమిడి వుంది.

పుండరీకుని సేవకు మెచ్చి శ్రీకృష్ణభగవానుడు అతనికి దర్శన మివ్వడానికి వచ్చాడు. వారి కుటీరం ముందు నిలిచాడు. పుండరీకుణ్ని పిలిచాడు.

అప్పుడు పుండరీకుడు తన తల్లితండ్రులకు ఉపచారాలు చేయడంలో నిమగ్నమై వున్నాడు. ఆ కుటీరం చాలా చిన్నది.

పుండరీకుడు "స్వామి! వాకిట్లోనే ఉండండి. నా విధి అయిన తర్వాత వస్తాను" అని ఒక ఇటికరాయి బైటపెట్టి "అందాకా దానిమీద కూర్చోండి" అన్నాడు.

ఆ ఇటిక మీదికెక్కి నిలుచున్నాడు శ్రీకృష్ణుడు. ఎంత సేపటికీ పుండరీకుడు వెలుపలికి రాలేదు. కృష్ణుడికి నడుము నొప్పి పట్టింది. చాలా అలసిపోయాడు. నడుము మీద చేయి చేర్చి అలాగే నిరీక్షిస్తూ నిలుచున్నాడు.

తల్లిదండ్రులకు సేవ చేసేవారిని మెచ్చుకొని దర్శనమివ్వడానికి శ్రీకృష్ణుడు పండరీపురంలో పాండురంగడుగా ఈ నాటికీ అదే ముద్రతో నిలబడి వున్నాడు.

---

భయంభయంగా రిక్షావాడివైపు చూసింది... తొడుక్కున్న బనీను విప్పి, నీళ్ళు పిండుతున్నాడు... నీళ్ళు పిండేసి, మళ్ళీ తొడుక్కోలేదు దాన్ని, రిక్షాలో సీటు మీద కాక, క్రింద ఓ ప్రక్కగా పెట్టాడు...

నీరజకి భయం ఎక్కువైంది... తెల్లారిలేస్తే, ఎన్ని ఘోరమైన వార్తలు చదవట్లేదూ పేపర్లల్లో?..., అయిపోయింది... తనపని అయిపోయింది.... ఇవాళ ఈ రిక్షావాడి చేతుల్లో తన జీవితం నాశనం కాబోతోంది... వొస్తానన్న సురేష్ రాకపోడంతో తన బ్రతుకు సర్వనాశనం కాబోతోంది...

అల్లంత దూరంలో వొస్తున్న కారు కనిపించి నీరజలో ధైర్యం పుంజుకుంది... భయం ఎగిరిపోయింది. ఏ కారణంచేతో బయల్దేరడం ఆలస్యం అయివుంటుంది సురేష్‌కి... రైలు మైమైపోయిందని, ఇక ఎలాగో ఆ రైలు వెళ్ళిపోయి ఉంటుందని... ఏకంగా టాక్సీలో వెళ్ళిపోవచ్చని, ఎవరి దగ్గిరో డబ్బు చేబదులు తీసుకుని, టాక్సీ మాట్లాడుకుని వొస్తూ ఉండి ఉంటాడు సురేష్... తప్పకుండా అది టాక్సీయే అయివుంటుంది... అందులో సురేషే ఉండివుంటాడు... సంతోషంతో, ఒక్క ఉదుటున అడుగు ముందుకేసింది... చిన్న నీళ్ళ గుంటలో కాలుపడి, ముందుకి పడబోయింది.

"అయ్యో! జాగ్రత్తమ్మాయిగారూ..." అంటూ చటుక్కున ఆమె పడకుండా రెండు చేతుల్తో పట్టుకున్నాడు రావులు. సరిగ్గా అప్పుడే కారు హెడ్ లైట్ల కాంతి వాళ్ళిద్దరి మీదాపడింది. ఆ కాంతిలో, ఆ దృశ్యమైతే కార్లో ఉన్న వాళ్ళకి కనపడుతుంది గానీ, రావులన్న మాటలు వినపడవు కదా!... కారు చిన్న జర్కుతో ఆగింది వాళ్ళముందు. సురేషేనన్న ఆశతో దగ్గరికి వెళ్ళిన నీరజ గుండెల్లో రాయిపడింది. తను ఊహించినట్టు అది టాక్సీయే... కానీ అందులో ఉన్నది మటుకు సురేష్ కాదు.

"అమ్మా... ఏమిటమ్మా ఇది? ఇక్కడున్నావేమిటి?" ఆశ్చర్యంగానూ, భయంగానూ చూస్తూ టాక్సీలోంచి దిగాడు నీరజ తండ్రి భూపతి.

ఒక్క క్షణం నోటమాట రాలేదు నీరజకి... ఏం చెప్పాలి కారణం?... ఉన్న నిజం చెప్పడానికి వీల్లేదు... చెప్తే ఇంకేమన్నా ఉందా? రేపట్నుంచీ తనని గదిలో పెట్టి తాళం వెయ్యొచ్చు... ఆ సురేష్‌ని నాలుగు తన్నించవచ్చు... ఎల్లుండే తనని ఎవరికో ముడి పెట్టెయ్యొచ్చు... కోపంతో ఏంచేసినా చెయ్యొచ్చు... చురుకుగా పనిచేసింది నీరజ బుర్ర...

"నాన్నగారూ... రేపొస్తానన్న మీరు ఇవాళే, ఇలా టాక్సీలో ఈ రోడ్డంట రావడం... అంతా నా అదృష్టం... ఆ దేవుడే నన్ను రక్షించాడు" తండ్రి గుండెల మీద వాలిపోయింది ఏడుపు గొంతుతో, "మా స్నేహితురాలింటికి వెళ్ళి వొస్తున్నాను నాన్నగారూ ఈ రిక్షాలో... ఈ రిక్షావాడేమో చీకట్లో దోవతప్పించేసి... స్పీడుగా తొక్కేసి, నేను అరుస్తున్నా కూడా... ఇదిగో ఇలా మారుమూలకి తీసుకొచ్చాడు... తీసుకొచ్చి నన్ను... అల్లరి..." ఇక మాట్లాడలేనట్టు ఆగిపోయింది.

"రేయ్! రాస్కెల్..." కూతుర్ని పక్కకి తప్పించి క్షణాల్లో ఈ చెంపా ఆ చెంపా వాయించాడు భూపతి." పోలీసు రిపోర్టు ఇద్దాం... వీడిని" తండ్రిని అడ్డుకుంది నీరజ. "పోలీసు రిపోర్టు ఇస్తే ఊరూ, వాడా అనవ్యాంగా నా మీద కథలల్లేస్తారు... ఏమీ జరగక ముందే మీరొచ్చారు కదా... అలా అన్నా ఈ లోకం నమ్మదు. జరిగిందని పుకారు పుట్టిస్తుంది. రేపు నేను తలెత్తుకు తిరగలేను."

"నిజమే... నిజమే" కూతురితో పాటూ టాక్సీలో కూచున్నాడు భూపతి మరోసారి రావులికి వార్నింగ్ ఇచ్చి. మూగవాడే అయ్యాడు రావులు... అమ్మాయిగారి అందం, అంతస్తు చూట్టంలేదు వాడిప్పుడు... ఆమెలో దాగిన 'నిర్దయ' అనే దెయ్యాన్ని చూస్తున్నాడు. గుడిసెలో అడుగుపెడుతూనే తిన్నగా రేకుపెట్టె దగ్గరికి నడిచాడు... దాన్లో, అతి జాగ్రత్తగా బంగారంలా తను దాచిపెట్టుకున్న ప్రేమకథ... రిక్షావాడూ, లక్షాధికారి కూతురి కథ బయటికి తీశాడు. ఒక్కక్షణం ఆ కాగితాలవంక పిచ్చిగా చూశాడు... ఆ వెంటనే వాటిని చింపేశాడు ముక్కలు ముక్కలుగా కసితో... అప్పుడు కలిగింది వాడికెంతో తృప్తి.

*